శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గంలో 11 మందికి మంజూరైన రూ.10.09లక్షల చెక్కులను బాధితులకు, గురువారం నగరంలోని వేదయపాలెంలో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సూఒమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు, ఇతర రాష్ట్రాల్లోని ఆసుపత్రుల్లో వైద్యం పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని సోమిరెడ్డి తెలిపాడు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న సీఎం నారా చంద్రబాబునాయుడుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యేని కలిసిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, జనవరి 2 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని గురువారం ఆయన నివాసంలో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి కలిసి సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. దుశ్శాలువాతో ఎమ్మెల్యే దగుమాటిని సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. అనంతరం ఈ ఇద్దరు నేతలు కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

# జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణిని కలిసిన కొండ్రెడ్డి



**నెల్లూరు రూరల్, జనవరి 2, ప్రభాతవార్త** జిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డిగారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాల పైన చర్చించడం జరిగింది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కలిసిన వారిలో ఏపీ స్టేట్ ఎంఎస్‌ఎమ్‌ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, షేక్ మొయిండ్దీన్ తదితరులు ఉన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 2,ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 11 వ డివిజన్ రాంజీ నగర్ ట్రాన్స్ఫారం పాయింట్ వద్ద వున్న చెత్తను తొలగించనందున సంబంధిత శానిటేషన్ కార్యదర్శికి షోకాజు నోటీసు ఇవ్వమని ఆదేశించారు.ఎవరికైతే మూడు షోకాజు నోటీసుల జారీచేసిన పిదప సంబంధిత ఉద్యోగిని సస్పెండ్ చేస్తానని తెలియజేశారు. ప్రతిరోజు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తాను.ప్రతి పాయింట్లు వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయమని ఇప్పటికే అదేశించియున్నామని తెలియచేసారు. అందరు శానిటరీ కార్యదర్శులు మీ యొక్క సచివాలయ పరిధిలోని శానిటేషన్ పర్యవేక్షణ క్రమం తప్పకుండా జరిగేలా చర్యలు తీసుకోమని హెచ్చరించారు.కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది ద్వారా పర్యవేక్షించిన పిదప తక్షణ చర్యలకు సంబంధిత అధికారులకు తెలియచేసి సమస్యలను పూర్తిచేయండి.ట్రాక్టర్,ఇతర వాహనముల ద్వారా వాహనాలు ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# విద్యార్థులే మా బిడ్డలు ప్రిన్సిపాల్ విష్ణుప్రియ



**కొడవలూరు, (విడవలూరు) జనవరి 2, ప్రభాతవార్త :** కేంద్రం రాష్ట్రం ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా గిరిజన కుటుంబాలకు ప్రవేశపెట్టిన పథకాలను, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని మండల ఏకవల్య గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు మంచి బోధన చేయడం జరుగుతుంది. విద్యార్థులకు మంచి భవిష్యత్ పొందే విధంగా ప్రభుత్వాల నుండి సహాయం పొందడం తద్వార విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్లాలని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే దగుమాటి పంతం నెరవేరింది

## సబ్‌రిజిస్ట్రార్ సుమలత రెడ్డి నెల్లూరుకు బదిలీ



**కావలి, జనవరి 2 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పంతం నెగ్గింది. ఫలితంగా కావలి సబ్‌రిజిస్ట్రార్ సుమలతారెడ్డి డిప్యుటేషన్‌పై నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నెల్లూరులో పనిచేస్తున్న కెవి రాధాకృష్ణమూర్తి కావలి సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు. పలు ఫిర్యాదులను పురస్కరించుకుని కావలి ఎమ్మెల్యే దగుమాటి ఆమె బదిలీకి రంగం సిద్ధంచేశారు. అయితే, కావలి ఎమ్మెల్యేకు తెలియకుండా కొంతమంది పాలకులు, ఉన్నతాధికారులు ప్రమేయంతో కావలి సబ్‌రిజిస్ట్రారుగా సుమలతారెడ్డి బాధ్యతలు చేపట్టారన్న ప్రచారం ఆనాడు జోరుగా సాగింది. సబ్‌రిజిస్ట్రార్ సుమలతారెడ్డి మామూళ్లకోసం బాగా ఒత్తిడి చేస్తున్నారన్న ప్రచారం నెలకొనింది. కార్యాలయ సిబ్బందితో అనుకూలంగా లేకపోవడం, మామూళ్ల ఫిర్యాదులు ఎక్కువగా ప్రచారం కావడంతో ఆమెను శెలవుపై పంపారు. కొత్తగా సబ్‌రిజిస్ట్రారు బాధ్యతలు చేపడతారన్న ప్రచారం ఉన్న నేపథ్యంలో శెలవుపై వెళ్లిన సుమలతారెడ్డి మరలా కావలిలో బాధ్యతలు చేపట్టడంతో చర్చనీయాంశమైంది. ఎన్నడూలేని విధంగా కావలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎవ్వరికి మామూళ్లు ఇవ్వద్దంటూ ఏకంగా ఆమె బోర్డ్ పెట్టేశారు. ఇదికూడా ఒక సంచలనమైంది. ఇటువంటి పరిస్థితులలో డిప్యుటేషన్‌పై ఆమెను నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట్‌కు బదిలీచేశారు. అక్కడ పనిచేస్తున్న కెవి రాధాకృష్ణమూర్తిని కావలి సబ్‌రిజిస్ట్రార్‌గా నియమించారు. ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఎన్‌డిఏ కూటమిలో పలువురు పెద్దల ఆశీస్సులు, సబ్‌రిజిస్ట్రార్‌శాఖలో కొంతమంది ఉన్నతాధికారుల పలుకుబడితో మళ్లీ కావలి సబ్‌రిజిస్ట్రార్‌గా సుమలతారెడ్డి బాధ్యతలు చేపడతారా..! ఇంతటితో ఆమె సర్దుకుని నెల్లూరులోనే పనిచేస్తారా..! అన్న అనుమానాలు కూడా కావలిలో రేకెత్తిస్తున్నాయి. కావలి సబ్‌రిజిస్ట్రార్ కెవి రాధాకృష్ణమూర్తి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనలు, సలహాలతో మంచి అధికారిగా కొనసాగుతారా... లేదా... వివాదాల్లోకి ఆయనకూడా నెట్టబడుతారా..! అన్నది వేచిచూడాల్సిందే.

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జనవరి2, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 3086 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 71.7843 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 600, పెన్నా డెల్టాకు 1550, కండలేరు వరద కాలువకు800 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.739 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# జిల్లాకు చిరకాలపు కల నెరవేర్చిన ఎంపీ వేమిరెడ్డి

- ☑ బీపీసీఎల్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- ☑ రామాయపట్నం వద్ద దాదాపు 6000 ఎకరాలు అందించేందుకు అంగీకారం
- ☑ కంపెనీని తెచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ
- ☑ కేబినెట్ నిర్ణయంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం
- ☑ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు



**నెల్లూరు రూరల్, జనవరి 2, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా రామాయపట్నం సమీపంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటులో మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే రామాయపట్నం కేంద్రంగా కంపెనీ ఏర్పాటు చేసేందుకు బీపీసీఎల్ యాజమాన్యం అంగీకరించగా గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ దీనిపై సుదీర్ఘంగా చర్చించింది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో 96 వేల కోట్లతో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీపీసీఎల్ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. తాను ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ష్ట ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక చొరవ** బీపీసీఎల్ కంపెనీ జిల్లాలోని రామాయపట్నంలో ఏర్పాటు అయ్యేందు కు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిశారు. అలాగే రామాయపట్నం వద్ద కంపెనీ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించడంలో సక్సెస్ అయ్యారు. సీఎం చంద్రబాబుని కలిశారు. అలాగే బీపీసీఎల్ ప్రతినిధులతో ఢిల్లీలో చర్చించారు. ఇటు సీఎం చంద్రబాబు ఆశీసులు, అటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో నెల్లూరు జిల్లాకు బీపీసీఎల్ ప్లాంట్‌ను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు సాధించారు. జిల్లా అభివృద్ధికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన ఎంపీ వేమిరెడ్డి జిల్లాకు కావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలకు ఆయన పరిష్కారం చూపారు. జిల్లా వైద్య కళాశాలలో పీజీ సీట్లు సాధించడం మొదలు, ఈఎస్ఐసీ హాస్పిటల్‌కు స్థల పరిశీలన, బిట్రగుంట రైల్వే, పాటూరు చేనేత క్లస్టర్‌కు నిధుల మంజూరు చేయించం, మిథాని పై కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవడం వంటి వివిధ కార్యక్రమాలతో ఆయన జిల్లా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. వివిధ వివిధ ప్రాజెక్టులు జిల్లాకు తెచ్చేందుకు నిరంతరం పని చేస్తున్నారు. ప్రజాసేవే పరమార్థంగా రాజకీయాల్లో కొత్త ఒరవడి తెస్తున్నారు. ప్రస్తుతం రామాయపట్నం కేంద్రంగా 96 వేల కోట్లతో బీపీసీఎల్ ఏర్పాటుతో పారిశ్రామికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల పరంగా సమూల మార్పులు రానున్నాయి. బీపీసీఎల్‌తో దాదాపు 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించనుంది. పరిశ్రమ నిర్మాణ సమయంలోనే దాదాపు 1 లక్ష మందికి ఉపాధి లభించనుండటం సాధారణ విషయం కాదు. జిల్లా సమగ్రాభివృద్ధిలో బీపీసీఎల్ ప్లాంట్ ఒక మైలు రాయిగా నిలిచిపోనుందని ఎంపీ వేమిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పనుల పై ఫ్లయింగ్ స్క్వాడ్



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 2, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకం పనులు అవినీతి మయంగా మారడంతో కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆరు లేదా ఎనిమిది మంది ఏ విధమైన అవినీతి చేయని టి ఎ లు, ఇసి , జెక్యూసిఓ (క్వాలిటీ కంట్రోల్ అధికారులు) ఈ టీం లో ఉంటారు వీరు ఉపాధి హామీ పథకం రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ కంట్రోల్‌లో పని చేయాల్సి ఉంటుంది. అందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి కూడా జిల్లా కలెక్టర్ , డ్వామా కార్యాలయానికి ఉత్తర్వులు వచ్చాయి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో ఇక మీదట పనులు జరిగే ప్రదేశం లో చెప్ప పెట్టకుండా పని ప్రదేశంలో కూలీల మాస్టర్స్,మెజర్మెంట్, మెటీరియల్ వర్క్ ల పై అవినీతికి తావు లేకుండా టీం రెడీ అవుతుంది. ఇక క్షేత్ర స్థాయిలో అవినీతి చేపట్టే వారికి గుండెల్లో రైళ్లు పరిగెత్తే పరిస్థితి నెలకొంది. ఇటీవలనే ఒక లక్ష రికవరీ దాటిన సిబ్బంది పై క్రిమినల్ కేసు లు పెట్టాలని డ్వామా కార్యాలయానికి ఉత్తర్వులు వచ్చిన సంగతి పాఠకులకు విధితమే ఆ మాదిరి ఇప్పుడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పడి నాసిరకం పనులు చేయించే వారికి, భినామి మస్టర్స్ వేసే వారికి గొంతులో వెలక్కాయ పడేట్లు కనిపిస్తుంది. ఏది ఏమైనా స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేయటం కూలీలకు పూర్తి స్థాయిలో మేలు జరగబోతుంది అని చెప్పవచ్చు.

# టిడ్కో గృహాల అభివృద్ధికి కృషి



**నెల్లూరు,జనవరి2 ప్రభాతవార్త-విద్య** టిడ్కో గృహాలను సత్వరమే అభివృద్ధి చేసి అన్నీ సౌకర్యాలను కల్పిస్తామని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురం , జనార్ధన్‌రెడ్డి కాలనీలోని టిడ్కో గృహాల సముదాయాన్ని జనసేనన నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పటికే 80శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. ఇక్కడ అసాంఘిక కార్యక్రలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమన్నారు. అనంతరం జనసేన కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్ మాట్లాడుతు ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సూచనలతో టిడ్కో గృహాల్లో సదుపాయాలను పరిశీలించటం జరిగిందన్నారు. వేగవంతంగా వసతులు మెరుగుపరిచి లబ్ధిదారులకు అందుబాటులోకి తెసా_మన్నారు. వేములపాటి టిడో z చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన నాటినుండి వీటి నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం జరిగిందన్నారు. ఇప్పట సమస్యలను ఎప్పటి కప్పుడు కమిషనర్‌తోపాటూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెల్లడటం జరిగిందన్నారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతం అన్నీ విధాల అభివృద్ధి కానుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి చైతన్య, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్, రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డి, గుర్రం కిషోర్‌బాబు, పవన్‌యాదవ్, మహేష్, స్ధానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయపట్నం ఫోర్ట్ కొరకు ఇల్లు కోల్పోయిన గ్రామాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ద్వారా గృహ నిర్మాణాలకు మౌలిక వసతులకు భూమి పూజ

- పేదల పాలిట ఆపద్బాంధవుడు చంద్రబాబునాయుడు
- 15 మంది బాధితులకు రూ.13,38,533 రూపాయలు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే
- కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం
- నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరు పేరుపేరున ధన్యవాదాలు



**కందుకూరు, జనవరి 2, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయపట్నం పోర్టు భూ నిర్వాసిత గ్రామాలైన కర్లపాలెం, సాలిపేట గ్రామాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద నూతన గృహ నిర్మాణములు, మౌలిక వసతుల కల్పనకు సంక్రాంతి పండుగ తరువాత రాష్ట్ర మంత్రి వర్యులు చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడునని తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో పేదల ఆరోగ్య విషయంలో పూర్తిగా విస్మరించిందని, గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు కూడా అంతంతమాత్రంగా ఉండేవని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ పేదల వైద్యానికి అయ్యే ఖర్చుల అత్యధిక భాగాన్ని అందజేస్తున్నారని ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులను సీఎంఆర్ఎఫ్ ద్వారా తిరిగి వారికి అందజేస్తున్నారని ఇంకా కొంత మందికి తక్షణ వైద్యం చేయించుకోవడానికి నిధులు లేని వారికి ఎలక్షసీ ద్వారా నిధులు సమకూరుస్తున్నామని తెలియజేశారు. వైద్య ఖర్చులకు అయ్యే వ్యయం పేదలకు భారం కాకూడదని కూటమి ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అనంతరం 15 మంది లబ్దిదారులకు మొత్తం 13,38,533 రూపాయలను అందజేయడం జరిగింది. కందుకూరు నియోజకవర్గ పేదల ఆరోగ్య విషయంలో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసిన నారా చంద్రబాబునాయుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ మా ఆరోగ్య విషయంలో ఇంత మొత్తంలో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయుటకు కృషి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులను పూర్తి చేసి ఆయకట్టు రైతులకు కాలువ ద్వారా నీరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేసిందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా గేటు మరమ్మత్తులను పూర్తి చేసిన మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కంపెనీ నిపుణుల బృందానికి రాళ్లపాడు ఆయకట్టు రైతుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, సవిడిపోయిన వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ల మాయలను అరికట్టాలి

- పొదలకూరు వెలుగు ఏపీఎం చిన్నయ్య
- ఆర్థిక విషయల్లో ఎంతో అప్రమత్తత అవసరం
- టీడీపీ సీనియర్ నాయకులు కలిచేటి ప్రభాకర్ రెడ్డి




**పొదలకూరు, జనవరి 2, ప్రభాతవార్త :** కొత్త పంథాలో ఆర్థిక మోసగాళ్లు మాయ చేస్తున్నారని, ఆర్థిక విషయాల్లో అందరూ అప్రమత్తంగా వుండాలని పొదలకూరు వెలుగు ఏ.పీ.ఎం చిన్నయ్య, టీడీపీ సీనియర్ నాయకులు కలిచేటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మరుపూరు గ్రామంలో పొదలకూరు ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత , పొదుపు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు మాట్లాడుతూ అప్పుల విషయంలో జాగ్రత్తగా వుండాలని, గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే అప్పులు తీసుకోవాలని సూచించారు. గతంలో లోన్ యాప్‌ల బారిన పడి అధిక వడ్డీలు కట్టలేక, బ్లాక్ మెయిలింగ్ తట్టుకోలేక అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడిన సంగతి గుర్తు చేశారు. ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు బ్యాంక్ సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమలో భాగంగా పలు రకాల బ్యాంకు పథకాలు, సేవల పై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన పోస్టర్లు చూపరులను ఆకొట్టుకున్నాయి. పొదుపు అవసరం, సైబర్ నేరాలపై బ్యాంక్ ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ, డెబిట్ కార్డుల పిన్, సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అలాంటి గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. నగదు రహిత లావాదేవీలు నిర్వహించడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదుల వ్యవస్థను ఉపయోగించుకొని సత్వర సక్రమ ఆర్థిక సేవలను పొందాలన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స మెన్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రీస్ గౌరవ అధ్యక్షులు షేక్.నౌరాజ్, కార్యదర్శి షేక్.అహ్మద్, రిస్సోర్స్ పర్సన్స్ ఏ.చంద్రశేఖర్, వీఓఏ లక్ష్మి,బ్యాంకు ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు




**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** గ్రామాల్లో గ్రామస్తులు, రైతులు రెవెన్యూ పరంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించుకునేందుకే ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీలో గురువారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని లిఖితపూర్వకమైన అర్జీ ద్వారా అందజేస్తే వాటిని పరిశీలించి రైతుకు తగు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. తేలికపాటి సమస్యలు అయితే అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు ఈ సదస్సు ఏర్పాటు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసీల పాత్ర కీలకమైంది




**ఉదయగిరి, జనవరి 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యా శాఖాధికారి-2 తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల స్థాయి పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్/ సభ్యుడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రతి రోజు శిక్షణా తరగతులు ప్రారంభమైనవి. కార్యక్రమంలో విద్యాశా ఖాధికారి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి పాఠశాలల యాజమాన్య కమిటీల పాత్ర కీలకమైందని, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లేదా సభ్యులు పాఠశాలలను తరచుగా సందర్శించి మధ్యాహ్న భోజనం, పాఠశాల శుభ్రత పరిశుభ్రత, తాగునీరు తదితర అంశాలను పరిశీలిస్తూ పాఠశాల అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పాఠశాల యాజమాన్య కమిటీల విధులు బాధ్యతలను ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యాజమాన్య కమిటీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా రామకృష్ణారెడ్డి, ఫణి కుమార్, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**ఉదయగిరి, జనవరి 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి విద్యా వనరుల కేంద్రం ఆవరణంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ గురువారం క్యాలెండర్ డైరీలు వాల్ పోస్టర్లు విద్యాశాఖాధికారి తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు సందర్భంగా యూటీఎఫ్‌కు మంచి రోజులు వచ్చాయని 5,6,7వ తేదీల్లో శ్రీకాకుళంలో జరుగు మహాసభలకు అందరూ హాజరు కావాలని యూటీఎఫ్ ఒక ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, గాజులపల్లి సుబ్బారెడ్డి, ఫణికుమార్, వెంకటరెడ్డి, జాఫర్, అహ్మద్, నాగయ్య, యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలినేనిచెరువులో రెవిన్యూసదస్సు



**వలేటివారిపాలెం జనవరి 2, ప్రభాతవార్త :** మండలంలోని పోలినేనిచెరువు గ్రామంలో గురువారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహిసిల్దార్ అబ్దుల్ హమీమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూసమస్యలకు సంబందించి పూర్తి ఆధారాలతో రెవిన్యూ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని తమకు భూములకు సంబందించిన పలు సమస్యలపై వినతిపత్రాలు అందచేశారు. ఆయా సమస్యలను విచారించి త్వరితగతిన తగినచర్యలు తీసుకుంటానని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్‌తోపాటు పలువురు రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అధ్వానంగా పోకూరు-శింగమనేనిపల్లె రోడ్డు

**వలేటివారిపాలెం జనవరి 2, ప్రభాతవార్త :** మండలంలోని పోకూరు-శింగమనేనిపల్లె గ్రామా ల మధ్యగల లింకురోడ్డు అధ్వానంగా ఉం ది. సుమారు 3కిమీ దూరంగల ఈ గ్రావెల్ రోడ్డును తారురోడ్డుగా మార్చాలని పలువురు అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు.నిత్యం వివిధ పనుల రాకపో కలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది.ఈ రెండు గ్రామాల ప్రజలు నిత్యం మాగాణిపనుల నిమిత్తం ఈ రోడ్డునే రాకపోకలు చేస్తుంటారు. మండల ంలోని నలదలపూరు, శింగమనేనిపల్లె, కలవళ్ల, కొండారెడ్డిపాలెం గ్రామాల ప్రజలకు మండల కేంద్రమైన వలేటివారిపాలెం వెళ్లాలంటే ఇదే దగ్గరదారి.పైగా పోకూరు పాఠశాలకు సంబందించిన స్కూలు వ్యాన్‌లు ఈ దారిన రాకపోకలు చేస్తుంటాయి.ఈ దారి లేకుంటే కందుకూరు మీదుగా చుట్టూతిరిగి రావాల్సి ఉంది. సుమారు 40కిమీ దూరం ప్రయాణించాల్సి వస్తుంది.దీనితో అదనపు చార్జీలతోపాటు అధిక వ్యయప్రయాసలు భరించాల్సి వస్తుంది.గత ప్రభుత్వ హయాంలో ఈ దారిని గ్రావెల్ రోడ్డుగా మార్చారు.ప్రస్తుతం ఈ రహదారి గుంతలమయమైంది. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. అధికారులు పరిశీలించి ఈ రోడ్డును తారురోడ్డుగామార్చాలని పలువురు కోరుతున్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి రక్షగా ముఖ్యమంత్రి సహాయనిధి




**రాపూరు,జనవరి2ప్రభాతవార్త :** రాష్టంలోని పేద ప్రజల ఆరోగ్యానికి రక్షగా ముఖ్యమంత్రి సహాయ నిధి వుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ తెలిపారు. గురువారం అనారోగ్యానికి గురై ప్రవేటు ఆసుపత్రిలలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.రాపూరు మండలంలోని తూమా యి గ్రామానికి చెందిన రేవూరు అంకయ్య ఇటీవ ల అనారోగ్యానికి గురై ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. నిరుపేద అయిన ఇతడు తనకు చికిత్స నిమిత్తం అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఇప్పించేలా చూడాలని గ్రామ సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్‌ను కోరడంతో ఆయన పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు భాదితుని మెడికల్ బిల్లులనుఅందిచారు. తిరుపాల్ రెడ్డి అభ్యర్ధన మేరకు ఎమ్మెల్యే రామకృష్ణ భాదితునికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 1,24,660 రూపాయిలను మంజూరు చేయించారు. ఈ మేరకు చెక్కును భాదితునికి ఆందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్ తదితరులున్నారు. అనారోగ్యానికి గురైన తనను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నగదు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డికి, గ్రామ సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్‌కు లబ్ధీదారుడు అంకయ్య ధన్యవాధాలు తెలిపాడు.

## బిజెపి కావలి ఒకటవ పట్టణ అధ్యక్షుడుగా మందా కిరణ్‌కుమార్



**కావలి, జనవరి02 ప్రభాతవార్త :** బిజెపిపార్టీ కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులుగా మందా కిరణ్‌కుమార్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిజెపి రిటర్నింగ్ అధికారులు ఎన్నిక పత్రాన్ని కిరణ్‌కుమార్‌కు అంద చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహాకోశాధికారి, కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ కందుకూరి వెంకటసత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, జిల్లా రిటర్నింగ్ అధికారి అంచిపాక కమల, జిల్లా ప్రధానకార్యదర్శి యశ్వంత్‌సింగ్, జిల్లా ఉపాధ్యక్షురాలు పూనూరు మాధవీరెడ్డి, పాతపాటి రమణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, ప్రముఖ వస్త్రవ్యాపారి, జియస్‌టి సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఒకటవ పట్టణ అధ్యక్షుడు మందాకిరణ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీపట్ల విధేయతగా పనిచేస్తామని, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని తెలిపారు. ఒకటవ పట్టణంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. అధ్యక్ష ఎన్నికకు సహకరించిన బూత్ కమిటీ సభ్యులకు, సీనియర్ నాయకులకు, క్రియాశీలక సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటి ఫీవర్, లార్వా సర్వే



**పొదలకూరు, జనవరి 2, ప్రభాతవార్త :** మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాటిపర్తి గ్రామం నందు వైద్యాధికారి డా. వి. నరసింహారావు ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసారు. గురువారం మెడికల్ క్యాంప్ నిర్వహించి డెంగ్యూ, మలేరియా రక్త పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో నీటి నిల్వలను గుర్తించి అబేట్ ద్రావణం పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె. శ్రీనివాసులు, ఎం. నరసమ్మ, ఆరోగ్య సహాయకులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియాను సిఫార్సుకు మించి వాడరాదు




**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** ప్రస్తుతం సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే రైతులు యూరియా విషయంలో వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే వాడుకోవాలని అంతకుమించి వాడితే తెగుళ్ల సోకే అవకాశం ఉం టుందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఇప్పటివరకు పొటాష్ వాడని రైతులు తప్పకుండా 15 లేదా 20 కిలోలు ఎంవోపీ రూపంలో వేయాలన్నారు. దీని వలన పైరుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఈ కారణంగా పోటాకు దశలో పురుగులు, తెగుళ్ల వ్యాపించకుండా ఉంటాయన్నారు. ఉద్యానవన అధికారి ప్రసూన మాట్లాడుతూ ఉద్యానవన పంటలు విస్తీర్ణం పెరుగుదల అనే పథకం ద్వారా కూరగాయలు సాగు చేసే రైతులకు సబ్సిడీ ద్వారా నిధులు మంజూరు అవుతాయన్నారు. కూరగాయలకు అయితే 20 వేలు, పూల సాగుకు 16 వేలు, పండ్ల తోటలకు 13 వేల నుంచి 40 వేల వరకు హెక్టార్‌కు సబ్సిడీ పొందవచ్చున్నారు. అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ కింద స్ప్రేయర్లు, కలుపు తీసే పరికరాలు, చిన్న ట్రాక్టర్లు, సన్న, చిన్న కారు రైతులకు ఒక లక్ష వరకు సబ్సిడీ వచ్చే అవకాశం ఉందన్నారు. వీటితో పాటు పాక్ హౌస్‌లు కట్టుకునే వారికి కూరగాయల సేకరణ కేంద్రాల వారికి 15 లక్షల్లో 40 శాతం సబ్సిడీ, గ్రూపుగా రైతులు ఉంటే 75 శాతం సబ్సిడీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రవి శంకర్, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్వేతలేఖ, రైతులు ఉన్నారు.

## శిక్షణా తరగతులు



**బిట్రగుంట జనవరి 2 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో ఒక్కరోజు పాటు ప్రధానోపాధ్యాయులు , విద్యాకమిటీ కి శిక్షణా తరగతులు గురువారం నిర్వహించారు.మండల విద్యా శాఖ అధికారి నరసింహారావు పర్యవేక్షణలో శిక్షకులు అవగాహన కల్పించారు. పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల తో పాటు విద్యాకమిటీ సహకారం తోడ్పాటుతో పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని ఉద్దేశంతో ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.విద్యా కమిటీ సహకారం తోడైతే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమం లో బాలుర, బాలికల ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ ఠాగూర్, గంగాధర్ విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## మహిళ ఉపాధ్యాయసన్మాన కార్యక్రమానికి హాజరు కావాలి



**ఉలవపాడు, జనవరి 2, ప్రభాతవార్త :** భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా విజయవాడలోని హోటల్ లెమన్ ట్రీ ప్రీమియర్ నందు ఉదయం 10గంటలకు మహిళ ఉపాధ్యాయులకు పురస్కార గ్రహీతలకు వారి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎవరు చేయని విధంగా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయురాలు సన్మానం చేయడం గొప్ప పరిణామం అని అన్నారు. చదువుల తల్లి సరస్వతి బాయ్ పూలే ఎంతో మందికి ఆదర్శవంతంగా నిలిచారని అలాంటి మహాతల్లిని గుర్తు చేసుకుంటూ మహిళా ఉపాధ్యాయురాలకు ఘనంగా సన్మానించడం భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌కి ఆ గౌరవం దక్కుతుందని శ్రీనివాసులు అన్నారు. మిగతా అన్ని రాజకీయ పార్టీలు కూడా సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేపు ఉదయం 10గంటల నుండి మొదలయ్యే ఈ మహిళ ఉపాధ్యాయసన్మాన కార్యక్రమానికి హాజరు కావాలని శ్రీనివాసులు తెలిపారు.

## యూటిఎఫ్ డైరీ,క్యాలెండర్‌లు ఎంఈఓ-2,ఎస్పై లకు అందజేత



**వరికుంటపాడు,జనవరి 2,ప్రభాతవార్త :** యూటిఎఫ్ డైరీ,క్యాలెండర్ లను మండల యూటిఎఫ్ శాఖ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఎల్‌వి నారాయణ,వివి సుబ్రమణ్యంలు గురువారం మండల విద్యాశాఖాధికారి -2 రమణయ్యకు,ఎస్పై రఘునాధ్ లకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రతినిధి ఆర్ నాగార్జున మాట్లాడుతూ మండలంలో ఉన్న ఉపాధ్యాయుల యొక్క సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖాధికారిని కోరామని,అందుకు ఆయన స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమములో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ షేక్ కరిముల్లా,సీనియర్ భాధ్యులు యం.సుబ్బారావు,హరిశ్చంద్రప్రసాద్,కాంతారావు, మాలకొండయ్య, దామోదరం, డి.వెంకటేశ్వరావు,హజరత్, రవూఫ్,వెంకటేశ్వర్లు,,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ఎస్ఎంసీ కమిటీలు కీలకం




**రాపూరు,జనవరి2ప్రభాతవార్త :** పాఠశాల అభివృ ద్ధికి ఎస్ఎంసీ కమిటీలు కీలకమని రాపూరు మం డల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు తెలిపారు. గురువారం రాపూరు యంఆం సిలో మండలంలోని ప్రాథమిక ,ప్రాధమి కోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు , ఎస్ఎ ంసీ ఛైర్మన్‌లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ పాఠశాలలో ఎస్ఎంసీ కమీటీల ఏర్పాటు, విధులు, భాద్యతల నిర్వహిణ,బాలల హక్కులు తదిర విషయాలపై వారికి అవగాహన కల్పించారు. పాఠశాలల అభివృద్ధిలో ఎస్ఎంసీలు కీలకంగా వ్యవహరించాలని కోరారు. పాఠశాలల పరిసరాలను పోగాకు రహిత ప్రదేశాలుగా నిర్వహించాలని అందుకు పాఠశాలల కమిటీ ఛైర్మన్‌లు సహకరించాలని కోరారు.పాఠశాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమంలో, మేనేజ్మెంగ్ కమిటీలు అభివృద్ధికి దోహదం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్‌పిలు రాపూరు శ్రీనివాసులు, ,ఎస్.ప్రసాద్ రెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్‌లు పాల్గొన్నారు.

## పంటలో జింకు లోపం గమనించాలి - ఏవో శ్రీలక్ష్మి



**కొడవలూరు, (విడవలూరు), జనవరి 2, ప్రభాతవార్త:** రైతులు వేద జలకం వరి పంటలు చేసిన రైతులకు అధిక దిగుబడులు రావడం జరుగుతుందని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివ నారాయణ వెల్లడించారు. మండలం రామన్నపాలెం గ్రామంలో వేద జలకం పంటలపై అధిక దిగుబడులు రావడం తద్వారా ఖర్చులు జరుగుతుందని గ్రామసభ కార్యక్ర మంలో ఆయన తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు చెప్పిన ప్రకారం వరి విత్తనాలు వేయాలి తద్వారా పంట పొలంలో ఏదైనా సమస్యలు ఉన్నా తగిన పరిహారానికి వర్తిస్తుందని ఆమె తెలియజేశారు. అదే విధంగా వరి నాటులో వెన్నులు ముందుగా రావడం కొంత వెనక బడి రావడంలో ఎలాంటి ఇబ్బందులు లేవని రైతన్నలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వి ఏ ఏ ఆర్ నిహారిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దత్త సాయి ఆలయంలో బెజవాడ దంపతులు



**విడవలూరు, జనవరి 2, ప్రభాతవార్త :** నూతన సంవత్సర సందర్భంగా శ్రీ దత్త సాయినాధునికి బుధవారం టిడిపి నాయకులు బెజవాడ గోవర్ధన్ రెడ్డి దంపతులు విశేష పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు అర్చనలు, వివిధ రకాల పండ్లతో పూల అలంకరణ అర్చకులు మధు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని సాయినాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

## జిల్లా ప్రతిష్టతను మరింత పెంచేలా కృషి చేయాలి



**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** 50వ అంతర్‌జిల్లాల జూనియర్స్ బల బాలికల కబడ్డీ పోటీలు జనవరి 3వ తేది నుంచి 5వ తేది వరకు కర్నూల్‌లో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి జిల్లా జూనియర్ కబడ్డీ జట్ల తుది ఎంపికల కార్యక్రమాన్ని స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాకు మురళీరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు జాతీయ స్థాయిలోకి ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గ్రామీణ కబడ్డీ క్రీడా అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. కర్నూల్‌లో జరిగే 50వ అంతర్‌జిల్లాల బాల బాలికల కబడ్డీ పోటీల్లో ఉత్తమ క్రీడా ప్రతిభను చాటి నెల్లూరు జిల్లా ప్రతిష్టతను మరింత పెంచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యనిర్వాహకులు టి. లవకుమార్, కార్యదర్శి జె. విజయానందం, ఉపాధ్యక్షులు పి. డేవిడ్ జాన్సన్, పీడీలు, పీఈటీలు బి. లక్ష్మీకాంతం, ఐ. శ్రీధర్‌రెడ్డి, పి. జిలాని, న్యాయవాది జి. ప్రసాద్, సీనియర్ క్రీడాకారులు మునిచంద్ర, శ్రీధర్, యాకోబ్, తదితరులు ఉన్నారు.

## పిఆర్ ఉద్యోగుల నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**నెల్లూరు కలెక్టరేట్ జనవరి 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన డైరీ మరియు నూతన క్యాలెండర్ ను జడ్పీ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మరియు జడ్పీ సీఈవో ఎం విద్యా రమ జడ్పీ డిప్యూటీ సీఈవో జే మోహన్ రావు చేతుల మీదగా జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతన డైరీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య, వి. దేవ ప్రసన్న కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కే షాకీర్ అహ్మద్, బీవీ రమేష్ బాబు, బి రమేష్, వివి రామ్మోహన్, వి. పవన్ కుమార్ జి సురేష్ కుమార్ ఏ. భవ్య జ్యోతి ఏ అనిల్ కుమార్ జే విజిత, ఈ ఆనంద్ బాబు, వి. దినకర బాబు, వి. భరత్ కుమార్, జీ సరస్వతి, కొండ య్య,కే భీమ్ రెడ్డి, పరిపాలన అధికారులు, జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రియాజ్‌కు ఆటో యూనియన్ ఘన సన్మానం



**ఉదయగిరి, జనవరి 29, ప్రభాతవార్త :** నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రియాజ్‌ను ఉదయగిరి ఆటో యూనియన్ కార్మిక సంఘాలు గురువారం ఘనంగా సత్కరించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి రియాజ్ సేవలను కొనియాడారు. అంతకుముందు ఆటో కార్మికులందరూ కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఉదయగిరి ఆటో కార్మికులకు స్టాండ్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నారని అదే విధంగా ఈ విషయంపై ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో కూడా మాట్లాడి స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల పథకాలు రాయితీలు అందుతాయని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం మండల కన్వీనర్ చంద్ర మధుసూధన్‌రావు



**వరికుంటపాడు,జనవరి 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు కష్టాన్ని తీర్చేందుకే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను నిర్వహించి,రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూధన్‌రావు,మండల ప్రధాన కార్య దర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ లు అన్నారు.గురువారం మండలంలోని కనియంపాడు గ్రామంలో తహసీల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సును నిర్వహించి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా 52 అర్జీలు రాగా అందులో కొత్తగా భూములు కల్పించాలని,అసైన్‌మెంట్ ఫ్రీ హోల్డ్ ,నోషన్ ఖాతాల పరిష్కరణ కోసం,సాదా బైనమా మార్పుల కోసం అర్జీలు అందజేశారు.ఈ కార్యక్రమములో మండల తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మినారాయణ,విఆర్‌వో ఆంతోనిబాబు,నేతలు ఆరికొండ వెంకటరత్నం,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 57.096 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),జనవరి2ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయానికి57.096 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల. కండలేరు వరద కాలువ ద్వారా 700 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 1100 క్యూసెక్కులు,1వ బ్రాంచి కెనాల్ ద్వారా 70 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1225 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## పెంచల స్వామి సేవలో శ్రీరంగం పీఠాధిపతి



**పెంచలకోన(రాపూరు),జనవరి2ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారిని గురువారం తమిళనాడులోని శ్రీరంగం పీఠధిపతి భావోత్తములు, ఆచార్యవర్యులు, పూజ్యులు శ్రీ పరమకోటై చిన్న అన్డువన్ స్వామి దర్శించుకున్నారు. కోనకు వచ్చిన శ్రీరంగం పీఠాధిపతికి ఆలయ అర్చక స్వాములు,అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఫీఠాధిపతి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు స్వామి వారి తీర్థప్రసాదాలను ఆందజేయగా, ఆలయ ఉపకమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి స్వామి వారి చిత్రపటాన్ని ఆంద జేశారు .పిఠాధిపతి వెంట ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, నాగరాజు స్వామి, మధు స్వామి, సాయి స్వామి, వర్ధన్ స్వామి, సిబ్బంది ఎఇ వినోద్,వెంకటసుబ్బయ్య, తదితరులున్నారు.

## ఏకసభ్య కమీషన్‌కు యంఆర్‌పిఎస్ వినతి పత్రాలు

**రాపూరు,జనవరి2ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై రాష్ట ప్రభుత్వం నియమిచిన ఏకసభ్య కమీషన్‌కు ఎమ్మార్పిఎస్ ద్వారా వినతి పత్రాలు ఆందజేయనున్నట్లు రాపూరు మండల ఎమ్మార్పిఎస్ నాయకులు పచ్చిగళ్ళ ప్రేమ్ కుమార్ గురువారం తెలిపారు.రాష్ట ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రన్జన్ మిశ్రా ఈ నెల 4వ తేది శనివారం నెల్లూరుకు రానున్నారని వారికి మాదిగ ఉప కులాలకు జనాభా ప్రతిపాధికన రావాల్సిన వాటాపై వినతి పత్రాలను మాదిగ ఉపకులాలకు చెందిన అందరూ ఆందజేయాలని రాపూరు మండల ఎమ్మార్పిఎస్ నాయకులు కోరారు..

## సంగం,కొరిమెర్ల ఎస్‌సి హాస్టల్స్ పరిశీలించిన పిఆర్ ఎస్ఇ



**సంగం జనవరి 2 ప్రభాతవార్త :** సంగం,కొరిమెర్ల సోషల్ వెల్ఫేర్ వసతి గృహలను పంచాయితీ రాజ్ ఎస్ఇ అశోక్‌కుమార్ పరిశీలించారు. వసతి గృహలలో ప్రధానమైన సమస్యలను మరమ్మత్తులు చేపట్టేందుకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.పల్లెపండుగ పథకంలో భాగంగా ఉపాధీహామి పథకం నిధులతో జిల్లాలో 67.33 కోట్ల అంచనా వ్యయంతో 146 కిలోమీటర్ల రహదారులు మంజూరు అయ్యాయని తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా రహదారులు పూర్తిచేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 86 కిలోమటర్ల సిమెంట్ రోడ్డులు పూర్తి చేసినట్లు చెప్పారు.,ఈకార్యక్రమంలో ఆయన పంచాయితీ రాజ్ ఏఇ రామయ్య ఉన్నారు.

## సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి




**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** పడుగుపాడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని డీఎల్‌పీవో డాక్టర్ రమణయ్య తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనపై పాలకవర్గాలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేసేలా పాలకవర్గాలు, పంచాయతీ కార్యదర్శి , ఉద్యోగులు కృషి చయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీహెచ్ లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు షేక్ పర్వీన్, తదితరులు ఉన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకురాలు అరెస్ట్

**నెల్లూరు క్రైమ్, జనవరి 2, ప్రభాతవార్త :** నెల్లూరు నగర పరిధిలోని వైయస్సార్ నగర్ రామాలయం వద్ద అక్రమముగా మద్యం అమ్ముతున్న కిల్లి అన్నపూర్ణ అనే మహిళను నెల్లూరు ఎక్సైజ్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుండి 11 మద్యం సీసాలను స్వాదీనము చేసుకొని ఆమె పై కేసు నమోదు చేశారు.

## హైందవ శంఖారావానికి తరలిరండి



**నెల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త -వైద్యం :** విజయవాడలో ఈనెల 5న జరగనున్న హైందవ శంఖారావం సభకు గ్రామ గ్రామం నుంచి హిందువులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం విలేకర్లతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో దేవాలయాలపై రాజకీయ పెత్తందారుల నుంచి విముక్తి పొందేందుకు, స్వయం ప్రతిపత్తి సాధన కోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5 విజయవాడ, కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, కేసరపల్లె వద్ద, హైందవ శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభ జరుగనుందని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్ అన్నారు. దేవాలయాల్లో రాజకీయ జోక్యాలు మితిమీరిపోతున్నాయని, హిందూ సమాజానికి దేవాలయాలను స్వయంగా నిర్వహించగల సామర్ధ్యం ఉందని తెలిపారు. దేవాలయాలు రాజకీయ నిరుద్యోగుల కోసం కాక, హిందూ ధర్మ పరిరక్షణకు నిలయాలుగా ఉండాలని స్పష్టం ఆయన చేశారు. ప్రస్తుతం దేవాలయాల రక్షణ ఇబ్బందికరంగా మారిందన్నారు. హిందువుల అనైక్యత, ఉదాసీనత వల్ల కొందరు ఇతర మతాల వ్యక్తులు హిందుత్వంపై విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలపై ప్రభుత్వ ఆదిపత్యం వల్ల, అలాగే ఆలయాల్లో ఇతర మతాలకు చెందిన వ్యక్తులు పని చేయడం వల్ల ఆలయాల గౌరవానికి భంగం వాటిల్లుతోందన్నారు. ప్రతి ఒక్క హిందువు ఈ హైందవ శంఖారావం సభకు తరలి వచ్చి, హిందూ ధర్మ పరిరక్షణకు మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

## జీజీహెచ్‌లో ఆర్ఐసీయు ప్రారంభం

**నెల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో వెంటిలేటర్, ఇతర క్రిటికల్ కేర్ పరికరాలతో ఏర్పాటు చేసిన రెస్పిరేటరీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఆర్ఐసీయు)ని తొలిసారిగా పెద్దాసుపత్రిలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఆసుపత్రి ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ గంగాధర్ ఆర్థోపెడిక్ విభాగం ప్రొఫెసర్ మస్తాన్ భాషాలు మాట్లాడుతూ పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర ప్రైవేటు ఆసుపత్రిలలో తీవ్ర అనారోగ్యానికి గురై సీరియస్ అయిన కేసులు బెర్షయరీ ఆసుపత్రిగా ఉన్న పెద్ద ఆసుపత్రికి నిత్యం వస్తున్నాయన్నారు. ఇలాంటి వారి కోసం ప్రత్యేకంగా మత్తు డాక్టర్ల పర్యవేక్షణలో ఈ ఆర్ఐసీయు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఖరీదైన ఈ వైద్యాన్ని రోగులు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పెద్దాసుపత్రి లో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా విభాగం హెచ్‌డీ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ డాక్టర్ శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోండి

**కొడవలూరు (విడవలూరు), జనవరి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సు గ్రామసభ కార్యక్రమాని ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూ సమస్యలపై తప్పిదాలు తెలిపిన, ప్రజలు ఆధార్ కార్డులు కొరకు తెలియచేసిన పూర్తిస్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ప్రతి రైతు భూమి సమస్యలపై సంబంధిత పత్రాలు స్థానిక వీఆర్వోకు తెలియపరిచి పరిష్కారం పొందాలని కోరారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి సమగ్ర విచారణ చేపట్టి తదుపరి శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీలత, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్, టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త నృత్య కళానిలయంనందు నూతన సంవత్సర వేడుకలు



**కావలి రూరల్, జనవరి02 ప్రభాతవార్త :** కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త నృత్య కళానిలయంనందు నృత్యకళానిలయగురువు గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకల ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నృత్యకళా నిలయం చిన్నారులు తమ నృత్యాలతో అందరిని అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రోహిణి ఆక్వానీడ్స్ అధినేత వేలూరు జయచంద్రనాయుడు, తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్ధులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంయుక్త నృత్యకళానిలయం నృత్యగురువు గంగపట్నం లిఖితను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. విద్యార్ధులకు ఆశీశ్శులు అందచేస్తున్నామని వారు తెలిపారు. విద్యార్ధులు శ్రద్ధగా చదువుకుని సంస్థకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. నృత్యకళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖిత మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఐదుకేజీల కేకు, వంద వెటిటబుల్ పఫ్‌లు డొనేట్‌చేసి రామమూర్తి, మహేశ్వరి దంపతులకు మరో ఐదు కేజీలు కేక్‌ను డొనేట్‌చేసిన ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శానం హరి, సంస్థ సభ్యులు బుర్లా రఘుకుమార్‌రెడ్డి, యంవియన్ ప్రసాదరావు, పిఐ జాఫర్‌ఖాన్, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మధ్యహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఇఒ



**సీతారామపురం జనవరి 2 ప్రభాతవార్త :** మండలంలోని ఒగూరువాండ్ల పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యహ్న భోజన పథకాన్ని మండల విద్యాశా కాధికారి మస్తాన్‌వలి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ మెను ప్రకారం భోజనాన్ని విద్యార్ధులకు అందించాలని భోజనానికి ముందు విద్యార్ధులు ఆహారం తీసుకునే ప్రాంతాన్ని శుభ్రపం^చాలని ప్రతిరోజు భోజనానికి ముందు ఉపాధ్యాయులు ఒకరు భోజనం రుచి చూసిన తరువాతనే విద్యార్ధులకు అందించాలని సూచించారు. తయారిలో వాడుతున్న పదార్ధాలను, కూరగాయాలను, కూరగాయల నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. ప్రతి రోజు భోజనం ముగిసిన తరువాత ఒక విద్యార్ధి చేత ఆహారం లోని లోపాలను టెస్టింగ్ ద్వారా గుర్తించాలని తెలిపారు. అనంతరం విద్యార్ధులతో కలిసి మధ్యహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు సిగే కొండయ్య, సిఆర్‌పి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచేడు,మినగల్లులో పొలం పిలుస్తొంది




**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు, మినగల్లు గ్రామాలలో అగ్రికల్చర్ ఏఇ సురేంద్రరెడ్డి నేతృత్వ ంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సురేంద్రరెడ్డి మాట్లాడుతు అధిక యూరియా వినియోగం అనర్ధదాయకమని అన్నా రు. మొక్కలలో రోగ నిరోధకశక్తి తగ్గి చీడపీడలు ఉధృతం అవడం వాటిని నివారించడం కోసం క్రిమి సంహా రక మందులు వినియోగించడం తద్వారా సాగు ఖర్చు పెరుగుతుందని వివరించారు. సిఫారస్ చేసిన మేరకు మాత్రమే ఎరువుల మోతాదును వేయాలని సూచించారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుందని బ్రోమోడయెలిన్ మందును 100 శాతం రాయితీతో పంపిణి చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో రైతులు 98 శాతం నూకలు, 2 శాతం బ్రోమెడయెలిన్ మందును 2 శాతం వంట నూనె కలిపి పంపిణి చేయడం జరిగిందని అన్నారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ఎలుకలు చాలా వరకు నివారించవచ్చునని చెప్పారు. ఈకార్యక్రమంలో విఏఏలు కె సుజాత, పి. ఇందుప్రియ, గ్రామ సర్పంచ్‌లు బోర్రు పూజితారాము, సురా విజయలక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా బరువులు ఎత్తులు తీయాలి



**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు క్రమం తప్పకుండా ప్రతి నెల 10వ తేది లోగా చిన్నారుల బరువు , ఎత్తు తూచి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరు సెక్టార్ పరిధిలోని నందలగుంట అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా తీనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను తప్పక అందించాలన్నారు. అదేవిధంగా కేంద్రాల పరిధిలోని గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త రుక్మిణికి పలు సూచనలు చేశారు.

## పాఠశాల యాజమాన్య కమీటీలకు శిక్షణ



**వరికుంటపాడు, జనవరి2, ప్రభాతవార్త :** పాఠశాల యాజమాన్య కమీటీ విధులు- భాధ్యతలపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ-2 రమణయ్య ఆధ్వర్యంలో వరికుంటపాడు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమీటీ చైర్మన్ లకు పాఠశాల నిర్వహణ, అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన ,సమావేశాల నిర్వహణ, విద్యార ంజిని ,సులభ భోధన ,పర్యావరణ పరిరక్షణ సంకల్పయాత్ర, పొగాకు రైతుల విద్యాసంస్థల ఏర్పాటు, పిల్లలు సెల్‌ఫోన్ వినియోగం వలన వచ్చే అనర్ధాలు, విద్యార్ధుల యొక్క ప్రవర్తన, సమదుస్తుల ధరింపు వంటి వాటిపై తల్లిదండ్రుల పర్యవేక్షణ, విద్యాకమీటి సమావేశాల యొక్క ప్రాముఖ్యత, బడి బయటి పిల్లలు గుర్తింపు, వారి కోసం ఉన్న పాఠశాలలపై అవగాహన, పాఠశాలలో ఉన్న విద్యా సౌకర్యాల పర్యవేక్షణ వంటి అంశాలపై రిసోర్స్ పర్సన్‌లు పి. మాలకొండయ్య, కెవి కాంతారావు, డి. చంద్రమౌళి లు వివరించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 రమణయ్య మాట్లాడుతూ యాజమాన్య కమీటిలు నిరంతరం పాఠశాలలో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షిస్తుండాలన్నారు. మన బడి- మన భవిష్యత్తు కార్యక్రమములో ప్రతి విద్యార్ధి యొక్క తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాకమీటీ చైర్మన్ లు పాల్గొన్నారు.

## సుందరరామయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి2 ప్రభాతవార్త :** తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర మామ పొన్నెబోయిన సుందం^రామ య్య ఉత్తరక్రియల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. గురువారం నెల్లూరులోని కిసాన్ నగర్‌లో సుందరరామయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళుల ర్పించా రు. కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. అనంతరం టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రను పలకరించారు.

## అధిక యూరియా వాడకం అనర్ధదాయకం -వ్యవసాయాధికారి



**వలేటివారిపాలెం జనవరి 2, ప్రభాతవార్త :** పంట పొలాల్లో యూరియాను తగుమోతా దులో వాడాలని మండల వ్యవసాయాధికారి హేమంత్ భరత్‌కుమార్ సూచించారు. తద్వారా రైతులకు లాభసాటిగా ఉంటందని ఆయన వివరించారు. గురువారం మండలంలోని అంకభూపాలపురం, పోలినేనిచెరువు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని' నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. యూరియా అధికంగా వాడడం వల్ల మొక్కల్లో రోగనిరోధక శక్తి తగ్గి చీడపీడలు ఉద్పతి అవుతాయని అన్నారు. తద్వారా క్రిమి సంహారిక మందులను వినియోగించడం వలన సాగు ఖర్చుపెరుగుతుందని ఆయన అన్నారు. వరిలో కంకులు వేయని పిలకలు, సకాలంలో పొలుపోసుకోక తాలుగింజలు ఏర్పడతాయని భరత్‌కుమార్ తెలిపారు. అనంతరం మిరప పంట పొలాలను పరిశీలించారు. రసం పీల్చే పురుగులు తామర పురుగులు ఎర్రనల్లి తెల్లదోమ తదితర చీడపీడలు ఆశిస్తాయని వీటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయకులు రవీంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి

**అల్లూరు, జనవరి 2 ప్రభాతవార్త:** నిరుద్యోగ యువత కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎస్ఈఈడిఏపి), పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజర్(పిఎమ్ఎఫ్ఎమ్ఈ) పథకం క్రింద జిల్లా రిసోర్స్ పర్సన్స్ (డిఆర్‌పిఎస్) ఎంపిక కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఈ పథకం క్రెడిట్ లింక్డ్ సబ్సిడి ప్రోగ్రాం గా చిన్న తరహ ఆహార ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రోత్స హించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఎంపఇకఐన అభ్యర్థులు పిఎమ్ఎఫ్ఎమిఈ పథకం యొక్క నోడల్ ఏజెన్సీ అయిన ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఏపిఎఫ్‌పిఎస్) ద్వారా డిఆర్‌పిఎస్ గా నియమించబడుతారు. డిఆర్‌పిఎస్ ఇన్సెంటీవ్ ఆధారంగా మాత్రమే నియమించ బడుతారు. స్థిరమైన నెలవారీ వేతనం ఉండదు. ప్రతి మండలానికి ఒక డిఆర్‌పి ని వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. నియమించబడిన డిఆర్‌పిఎస్ తగిన పారిశ్రామిక వేత్తలను గుర్తించడం, పిఎమ్ఎఫ్ఎమ్ఈ పథకం వివరించడం, సరైన ఆహార ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజ్ ఆలోచనలను సూచించడం, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు(డిపిఆర్ఎస్)తయారు చేయడం, బ్యాకులతో సమన్వ యం చేసి రుణాలను పొందడం మరియు యూనిట్ స్థాపన, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ మరియు ఉద్యం నమోదు పూర్తి చేయడంలో సహకరించడం వంటి పనులను నిర్వహిస్తారు. పర్ఫామెన్స్ ఆధారంగా ఇన్సెంటీ వ్స్ అందిస్తారు. బ్యాంకు రుణం పొందిన తర్వాత రూ.10000/- లు మరియు డిపిఆర్ ప్రకారం యూనిట్ స్థాపన, అధికారికత పూర్తయిన తరువాత మరో రూ.10000/-లు అందిస్తారు. వారి మండలంలో ఎంటం^ప్రైజ్ అభి వృద్ధికి చేయడానికి ఆసక్తి ఉన్న నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకో వచ్చు "హెచ్‌టిపిపిఎస్: //ఎఫ్ఒఆర్ఎమ్ఎస్. జిఎల్‌లి/34 టిడబ్ల్యూటిఎస్‌క్యూవి 8ఐఎస్‌యూ ఎమ్‌వి8పి6" షార్ట్ లిస్ట్ అభ్యర్థులకు రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ వివరాలు ఈమెయిల్ మరియు ఎస్ఎమ్ఎస్ ద్వారా తెలియజేయ బడుతాయి. ధరఖాస్తు చేయడానికి చివరి తేది 05/01/2025 వివరములకు 08561 -232161, 895120012 మరియు 9490080861 అని అల్లూరు ఏపీఎం ప్రసాద్ ప్రకటనలో తెలియ జేశారు.

## బీపీసీఎల్ ఏర్పాటుకు అంగీకరించిన ముఖ్యమంత్రి వర్యులకు, మంత్రి మండలకి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

**కందుకూరు, జనవరి 2, ప్రభాతవార్త:** సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కందుకూరు నియోజకవర్గంలోని రామాయపట్నం వద్ద బీపీసీఎల్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. దాదాపు 6వేల ఎకరాలు అందించేందుకు అంగీకారం తెలిపింది. 96 వేల కోట్లతో పెట్టుబడితో ఏర్పాటు కానున్న బీపీసీఎల్ కంపెనీ దీని ద్వారా వేలాది మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కేబినెట్ నిర్ణయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం రామాయపట్నం సమీపంలోభారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బీపీసీఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటులో మరో కీల ముందడుగు పడింది. రామాయపట్నం కేంద్రంగా కంపెనీ ఏర్పాటు చేసేందుకు బీపీసీఎల్ యాజమాన్యం అంగీకరించగా.. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలోని రామాయపట్నంలో 6 వేల ఎకరాల్లో 96 వేల కోట్లతో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు అంగీకారం తెలిపింది. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. బీపీసీఎల్ ఏర్పాటు కానుండటం కందుకూరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో గర్వకారణమని, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు మెరుగైన ఉద్యోగ అవకాశ కల్పనకు దోహదపడుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. తాను శాసనసభ్యునిగా ప్రాతినిద్యం వహిస్తున్న కందుకూరు నియోజకవర్గంలో తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి యువ నాయకులు నారా లోకేష్‌కి కందుకూరు నియోజకవర్గం ప్రజల తరుపున ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కృష్ణారెడ్డిని పరామర్శిస్తున్న బుర్రా

**లింగసముద్రం, జనవరి 2, ప్రభాతవార్త :** మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జేసీఎస్ కన్వీనర్ వరికుడి కృష్ణారెడ్డి భార్య వరమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. గురువారం వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ రాళ్లపాడులోని కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు. అంతకముందు ఆయన ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్దనే ఉంటున్న మొగిలిచర్ల మాజీ సర్పంచ్ మలిరెడ్డి రాఘవరెడ్డిని పరామర్శించారు. ఈయన వెంట వైసీపీ కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, వైసీపీ నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, యర్రరెడ్డిపాలెం సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున, నోటి వెంకటేశ్వర్‌రెడ్డి, చీమల శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామ సభ చక్కని వేదిక

**వింజమూరు, జనవరి 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారమే దిశగా గ్రామ సభలు నిర్వహించి పరిష్కార మార్గాలను చూపుతుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం వింజమూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్లగొండ్ల సుజన అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పులిచెర్ల వెంకటనారాయణరెడ్డి, ఇతర వార్డు సభ్యులు తదితరులు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇప్పటికే పెద్ద ఎత్తున పంచాయతీల్లో సీసీ రోడ్ల ఏర్పాటుతో పాటు ఆర్‌అండ్‌బి రహదారులను కూడా ఆధునీకరించిందన్నారు. సమస్యలు పరిష్కారంకు గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకుని పరిష్కారానికి మార్గాలు చూపుతుందన్నారు. అనంతరం జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ సభలకు ప్రజలు అంతగా మొగ్గు చూపకపోవడం బాధాకరమని, గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్లకు డ్రైనేజీ ఏర్పాటు చేస్తే ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం మాజీ జడ్పీటీసీ సభ్యులు పులిచెర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రజల అభివృద్ధికు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. పంచాయతీ పరిధిలోని వార్డు మెంబర్లు గ్రామ సభ నిర్వహణ రోజు వారి పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి గ్రామ సభకు హాజరయ్యే విధంగా చూస్తే గ్రామ అభివృద్ధికితోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు. అలాగే పట్టణంలో పార్కు ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఇతర సిబ్బంది, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణా కార్యక్రమం



**మర్రిపాడు, జనవరి2, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం లోని అన్ని పాఠశాలల యాజమాన్య కమిటీలకు ఎంపి డిఒ కార్యాలయంలో విద్యాశాఖాధికారి ధనలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలల యాజ మాన్య కమిటీ చైర్మెన్‌లు, ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు హాజరయ్యారు. ఈసందర్భగా ఎంఇఒ ధనలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర అభివృద్ధికోసం పాఠశాల యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, కమిటీ సభ్యులు సమర్ధవంతంగా పనిచేసి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలల యాజమాన్యకమిటీ చైర్మెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు శిక్షణ



**అనుమసముద్రంపేట, జనవరి2, ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం గురువారం మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు .మండలంలోని ప్రనతి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల నుండి ఒకరు, ప్రధానో పాధ్యాయులు హాజరయ్యారు. ఈకార్యక్రమానికి రీసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయుల నుండి ఎం. హరిప్రసాద్, బి. గణపతి, సి. హెచ్. రామిరెడ్డిలు కమిటీ సభ్యుల నుండి ఆర్. లోకేశ్వరి వ్యహరించారు. శిక్షణ తీసుకున్న సభ్యులు, ఉపాధ్యాయులు 6వ తేదీలోపు తమ పాఠశాలల్లో మిగిలిన యాజమాన్య కమిటీ సభ్యులకు, ఉపాధ్యాయులకు శిక్షణ నిస్తారని మండల విద్యాశాఖాధికారి ఎం. జ్యోతి , డి. సాయిప్రసాద్‌లు తెలిపారు.

## చిరమనలో మినుము పంట కోత ప్రయోగం



**అనుమన ముద్రం పేట, జనవరి2, ప్ర భాత వార్త:** మండలంలోని చిరమనలో షేక్ ఖాజాపీర్ అనే రైతు పొలంలో వేసిన మినుము పంటలో ప్రధానమంత్రి ఫసలీబీమా యోజన పథకం కింద 5.5మీటర్లు చతురస్రంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. గత మాసంలో వరుసగా వర్షాలు రావడంతో పంట అధికంగా దెబ్బతినిందని దాంతో ఈప్రయోగం ద్వారా 0.060కేజీల దిగుబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రయోగం పర్యవేక్షణాధికారి వై. శోభారాణి, ఉపగణాంకాధికారి ఎ. ఎస్. ఒ కె. రాజేంద్ర, విహెచ్ఎ సంధ్యారాణి, రైతులు పాల్గొన్నారు.

## సంగం పెన్నానదిలో వృద్దురాలి మృతదేహం



**సంగం జనవరి 2 ప్రభాతవార్త :** సంగం పెన్నానదిలో గుర్తుతెలియని వృద్దురాలి మృతదేహాన్ని స్థానికులు కనుగు న్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం పోలీసులు పెన్నానది వద్దకు వచ్చి మృతురాలి మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీయించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దివ్యాంగుల చట్టంపై అవగాహన పెంచుకోవాలి




**కావలిరూరల్, జనవరి02 ప్రభాతవార్త :** సమాజంలో దివ్యాంగుల వికాసం, సంక్షేమం, సాధికారిక కోసం 2016 దివ్యాంగుల చట్టంపై దివ్యాంగులు అవగాహన పెంచుకుని జీవితంలో ఎదగాలని లోక్అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి తెలియచేశారు. కావలి పాతవూరు లోని లక్ష్మి ఫిజియోథెరపి ఆసుపత్రినందు దివ్యాంగుల సంక్షేమంకొరకు పనిచేస్తున్న సక్షం ఆధ్వర్యంలో దివ్యాంగుల చట్టంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం. మాలకొండారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు అవమానాలకు గురికాకుండా, నిరాశ, నిస్పృహలకు గురికాకుండా మనోధైర్యంతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకుని ఉన్నత విద్యనుపొందాలని తెలియచేశారు. దివ్యాంగుల రిజర్వేషన్స్ చట్టం ప్రకారం నాలుగుశాతం ఉద్యోగాలు పొంది జీవితంలో ఎదగాలని కోరారు. దివ్యాంగులను ఎవరైనా అవమానించినా, చులకనగాచూసినా అలాంటివారికి జైలుశిక్ష, జరిమానాకూడా ఉంటుందని ఈ చట్టం తెలియపరుస్తుందని తెలియచేశారు. దివ్యాంగులు అన్యాయాలకు గురైనపుడు వారి హక్కుల సాధనకొరకు లోక్అదాలత్ సేవలను వినియోగించుకుని ఉచిత సలహాలు, న్యాయసహాయం పొంది రక్షణపొందాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సక్షం దివ్యాంగుల సంస్థ నాయకులు రొటేరియన్ డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి, యం. వేణుగోపాల్, కృష్ణారావు, నాగమణి, కె. భాస్కర్, తదితరులు పాల్గొని దివ్యాంగులకు వారి హక్కులపై, చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం దివ్యాంగులు ఎం. మాలకొండారెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం చొరవతో కోటపాడు రోడ్డుకు మహర్దశ

**ఆత్మకూరు, జనవరి2, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని కోటపాడు రోడ్డుకు మహర్ధశ కలిగింది. మహిమలూరు పంచాయతీ పరిధిలోని కోటపాడుకు రెండుకిలోమీటర్ల రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ఆ గ్రామం నుంచి ఆత్మకూరు, మహిమలూరు పాఠశాలలకు వెళ్ళడానికి వర్షాకాలంలో విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈ సమస్యలను ఇటీవల ఈ సమస్యను గ్రామస్తులు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి, ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన స్పందించి వేగవంతంగా చర్యలు తీసుకున్నారు. మంత్రి ఆనం చొరవతో నెల్లూరు పంచాయతీరాజ్ సూపర్నెంట్ ఇంజనీరింగ్ సారధ్యంలోని అధికారుల బృందం గురువారం ఈరోడ్డును క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. గత వైసిపి పాలనలో స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మహిమలూరు గ్రామానికి చెందిన డిఆర్‌డిఏ మాజీ చైర్మెన్ సతీష్‌రెడ్డిల సహకారంతో 70లక్షల రూపాయల ఎన్ఆర్ఇజిఎస్ కింద నిధులు మంజూరై ఉన్నాయి. కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందుల వలన ఇటీవల అధికారులు ఆ నిధులను రద్దు చేశారు. దీంతో వర్షాకాలంలో ఇబ్బందులు, గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గ్రామప్రజలు , విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి మరోసారి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , సతీష్‌రెడ్డిల దృష్టికి ఈసమస్యను తీసుకువచ్చారు. దీంతో ఆనం రామనారాయణరెడ్డి 90లక్షల రూపాయలు ఎన్ఆర్ఇజిఎస్ నిధులను మంజూరు చేయించారు. పనులను యుద్ధ ప్రాతిపధికన పూర్తిచేయాలని ఆదేశాలు ఇవ్వడంతో పంచాయతీ రాజ్ఇంజనీరింగ్ అధికారులు ఆఘమేఘాల మీద రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించేందుకుచర్యలు తీసుకుంటున్నారు. దీంతో కోటపాడు గ్రామస్తులు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి , సతీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ నెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆత్మకూరు సబ్‌డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా టిడిపి నాయకులు వల్లూరు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి మహోత్సవాల పై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన ఆర్ డీ ఓ అనూష

- ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు
- దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండలి
- ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు
- నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 2, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ప్రజల ఆరాధ్య దైవం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే వేలాది ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష కోరారు. ఈ నెల 10న వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా రంగనాయకులపేటలో కొలువై ఉన్న శ్రీ తల్పగిరి రంగ నాథ స్వామి వారి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు గురించి దేవాలయ ఆవరణలో గురువారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందర్భంగా వేలాదిగా విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. దేవాలయ ఆవరణను అందమైన విద్యుత్ దీపాలతో అలంకరించవలసిందిగా, దేవాలయ పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచవలసిందిగాను, అలాగే క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించవలసిందిగా మున్సిపల్ అధికారులను కోరారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దేవాలయం ఎదురు రోడ్డులో వాహనాల ని యంత్రణకు, అలాగే క్రౌడ్ మేనేజ్మెంట్ కు తగినంత పోలీస్ సిబ్బందిని నియ మించాలన్నారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ఇతర సేవలకు అవకాశముంటే మ హిళా పోలీసులను నియమించి, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించా ల్సిందిగా కోరారు. దైవదర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంతృప్తికర సేవలు అందించాలన్నారు. అలాగే వయోవృద్ధులు, చంటి పిల్లలు తదితరులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, పోలీస్ సీఐ అన్వర్, స్థానిక నా యకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ విధుల్లో మెరుగైన పనితీరును కనబరచాలని కమిషనర్ ఆదేశం



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధి లోని అన్ని సచివాలయాల్లో విధుల నిర్వహణలో పౌర సేవలకు సంబంధించి మెరుగైన పనితీరును కార్యదర్శులు ప్రదర్శించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. స్థానిక 12/1 మేకల వారి తోట, 2/2 నేతాజీ నగర్ సచివాలయాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులతో కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలోని టిడ్కో గృహ లబ్ధిదారులను గృహ ప్రవేశాలు జరిపేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడ్కో నిర్వాహకులకు అన్ని ప్రాంతాల్లోని గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. టిడ్కో గృహ సముదాయాలకు ప్రత్యేకంగా సచివాలయాలను కేటాయించి అక్కడి ప్రజలకు సంబంధించిన అన్ని పౌరసేవల కార్యక్రమాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విధుల నిర్వహణ పై ప్రతిరోజు సచివాలయంలోని అన్ని విభాగాల కార్యదర్శులు ముందస్తుగా ప్రతిరోజూ సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యనిర్వహణలో కార్యదర్శులు అందరూ సమన్వయంతో పాల్గొనాలని కమిషనర్ ఆదేశించారు. 12/1 సచివాలయ శానిటేషన్ కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందున షోకాజ్ నోటీసు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు

## టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలను స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమి షనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య స్థానిక 54 వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలోని వివిధ ప్రాంతాలు, వెంకటేశ్వరపురం, భగత్ సింగ్, టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలను స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించే గురువారం శుభ్రంచేశారు. ఇంటింటి చెత్త సేకరణ, డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత, దోమలమందు పిచికారి, జంగల్ క్లియరెన్స్ తదితర పనులను డాక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

## టిడ్కో గృహ సముదాయలకు మౌళిక వసతులను మెరుగుపరచండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధి లోని టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో మౌళిక వసతులను మెరు గుపరిచి, లబ్ధిదారులకు గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. స్థానిక అల్లిపురం లోని గృహ సముదాయాల ప్రాం గణాన్ని కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మా ట్లాడుతూ గృహాలలో నివాసం ఉంటున్న ప్రజలకు మంచినీటి సమస్య ప్రాధా న్యతను గుర్తించి అవసరం మేరకు నీటి సరఫరా పెంచాలని అధికారులను కమి షనర్ ఆదేశించారు. గృహ సముదాయాల ప్రాంగణంలో హై మాక్స్ విద్యుత్ దీపాలతో పరిసరాలన్నీ రాత్రిపూట స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని, ప్రాంగణం మొత్తం రికార్డు అయ్యేలా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలనీ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది గస్తీని ముమ్మరం చేసి ప్రాంగణంలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. నిర్మాణాలు పూ ర్తయిన గృహాలలో లబ్ధిదారులందరూ చేరేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. గృహ సముదాయాల్లో నూతనంగా చేరిన పెన్షన్ అందుకుంటున్న లబ్ధిదారులను స్థానిక సచివాలయానికి అనుసంధానం చేయాలని సూచించారు. ప్రాంగణంలో పారిశుధ్యనిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేపట్టేలా పర్య వేక్షించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, హౌసింగ్ కార్పొరేషన్ ఈ ఈ. డి.ఈ. ఈ.ఏ.ఈ. లు, నగరపాలక సంస్థఇంజనీరింగ్ ఈ.ఈ శ్రీనివాసులు, టౌన్‌ప్లానింగ్ అధికా రులు, వార్డు సచివాలయ అమెనిటీస్, వార్డ్ ప్లానింగ్‌కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షఫీవుల్ల భౌతికకాయానికి నివాళులర్పించిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త-వైద్యం** విధి నిర్వహణలో మరణించిన షేక్. మొహమ్మద్ షఫీవుల్ల భౌతిక కాయాన్ని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ నేత అమీర్‌బాబుతో కలిసి కడపలోని రవీంద్ర నగర్‌లో ఉన్న వారి నివాసంలో గురువారం షఫీ ఉల్లా భౌతిక దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్ఫ్‌బోర్డు తరుపున లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియాను ఆయన కుటుంబ సభ్యులకు అబ్దుల్ అజీజ్ అందజేశాడు. వారి కుటుంబ సభ్యులు కోరుకుంటే వారికి ఉద్యోగ అవ కాశం కల్పిస్తామని అజీజ్ హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎటువంటి సమస్య ఎదు రైన తమకు ఫోన్ చేయాలని, వారికి సూచించారు. ఈ సందర్భంగా అజీజ్ మా ట్లాడుతూ షఫీవుల్ల వక్ఫ్‌బోర్డులో సుదీర్ఘకాలం సేవలు అందించారని, విధి నిర్వహణలో ఆయనకు గుండెపోటు రావడం బాధాకరమన్నారు. హాస్పిటల్‌కు వెళ్లే దారిలో మరణించారని తెలిపారు. ఆయన మరణంతో నేడు జరగాల్సిన బోర్డు మీటింగ్ వాయిదా వేయడం జరిగిందన్నారు. బోర్డు తరుపున లక్ష రూపా యలను వారి కుటుంబ సభ్యులకు అందించామని, వారి కుటుంబ సభ్యులు కోరుకుంటే వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని చెప్పారు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నాడు. ఈ నివాళి కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు మెంబర్ దావూద్ భాషా బాఖావి, వక్ఫ్‌బోదర్డు సీఈఓ అబ్దుల్ ఖా దర్, కడప జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ గౌస్, జాఫర్ షరీఫ్, రియాజ్, అన్వర్, మైజుల్లా హుస్సేని, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ పోటీలకు పూరైన ఏర్పాట్లు



**నెల్లూరు, జనవరి2 ప్రభాతవార్త-విద్య** నేడు నగరంలోని స్దానిక స్టోన్‌హౌస్ పే టలోని ఆర్ఎస్ఆర్ పాఠశాలలో నిర్వ హించనున్న సౌత్‌ఇండియా సైన్స్‌ఫెయి ర్ జిల్లా స్దాయి పోటీల నిర్వహణకు అ న్నీ ఏర్పాట్లు పూర్తిచేయటం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు తెలిపారు. గురువారం సైన్స్‌ఫెయిర్ ని ర్వహణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈఓ మా ట్లాడుతు నేటి ఉదయం 8 గంటల నుండి పోటీల్లో పాల్గొనే వారు వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రదర్శనలో పాల్గొనే వారు తప్పక రెండు ప్రాజెక్టు ఫైల్ సమర్పించాలన్నారు. అలాగే విద్యార్ధుల నమూనాలను వినియోగించుకునేందుకు కరెంటు అవసరం అనుకున్న వారు వారి వెంట ఫ్లగ్ బాక్స్‌ను తీసుకురావాలన్నారు. ఇప్పటికే తమ అధికారులు నిర్వహన కోసం అన్నీ ఏర్పాట్లను పూర్తిచేయటం జరిగిందన్నారు. మండలానికి మూడు నమూ నాల చొప్పున సుమారు 114 నమూనాలు ప్రదర్శించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారుల, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**నెల్లూరు, జనవరి 2, ప్రభాత వార్త-వైద్యం** అల్లీపురం గిరి జన కాలనీలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యు డు, మాజీ మంత్రి, మాజీ ఎ మ్మెల్సీ, సర్వేపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మనువడు సోమిరెడ్డి రణదేవ్‌రెడ్డి మనుమరాలుఅమైరా, గురువారం పీకేజీకాలనీలోని ప్రా థమిక పాఠశాల చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సోమిరెడ్డికి పెద్ద సంఖ్యలో దుప్పట్లు, నోటు పుస్తకాలు తదితర సామాగ్రి అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందజేసిన విషయంవిధితమే. ఆ సామాగ్రిని సర్వేపల్లి నియోజ కవర్గంలోని గిరిజన కాలనీల్లోనూ పంపిణీకి సన్నాహాలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు.

## ఎదురెదురుగా లారీ- బొలోరా క్యాంపర్‌ఢీ : ఒకరు మృతి




**సంగం జనవరి 2 ప్రభాతవార్త** సంగం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా లారీ- బోలోరా క్యాంర్‌ఢీ ఢీకొనడంతో లారీ డ్రైవర్ లా రీలో ఇరుకొని పోగా స్దానికులు బయటకు తీశారు. అయితే ఈ సంఘటనలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్దలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన వాహనాలను పక్కకు తీయించి ట్రా ఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకొని పోలీసులు ట్రాపిక్ కి అంత రాయం లేకుండా చేశారు. క్షతగాత్రలను ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో చికిత్స పొందుతు ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## దివి శివరాంపై అభిమానం చాటుకున్న టీడీపీ నేతలు



కందుకూరు, జనవరి 2, ప్రభాతవార్త నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కందుకూరు నియోజకవర్గం పరిధిలోని నలుమూలల గ్రామాల నుండి కందుకూరు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం ఇంటికి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, మహిళలకు, కార్యకర్తలకు, దివి కుటుంబ అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరు కూడా వారు చేసుకునే పనిలో అభివృద్ధి చెందాలని, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు శివరాం తనను కలిసిన వారికి తెలియజేశారు.

## రెండు బైక్‌లు ఢీ..ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

**రాపూరు, జనవరి 2, ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో గురువారం రాత్రి రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ కోన్న సంఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. రాపూరు మండలం జోరేపల్లి గ్రామానికి చెందిన ఎ.అన్వేష్ రాపూరు నుండి తన స్వగ్రామానికి బైక్‌పై వెలు తుండగా, గూడూరు నుండి కడప జిల్లా కోడూరుకు బైక్‌పై వెలుతున్న హరీష్‌లు ఒకరికోకరి బైక్‌లు ఢీ కోనడంతో వారు రోడ్డుపై పడిపోయి తీవ్రగాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్నరాపూరు 108 సిబ్బంది వారిని ప్రథమ చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.




## షుగర్ ఫ్యాక్టరీ పరిశీలించిన తహసీల్దార్



**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో ఉన్న కోవూరు సహకార పం చధార కర్మాగారాన్ని గురువారం కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా నిశిత పరి శీలన చేపట్టారు. సోమవారం ప్రజా విజ్ఞ ప్తుల పరిష్కార వేదికలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి ఒక అర్జీ రావడం జ రిగింది. దీనికి సంబంధించి జిల్లా అది కారుల సూచనలతో తహసీల్దార్ నిర్మలా నందబాబా షుగర్ ఫ్యాక్టరీకి వెళ్లి నిశిత పరిశీలన చేపట్టారు. ప్రస్తుతానికి కోవూరు షుగర్ ఫ్యాక్టరీ గత సంవత్సరాలుగా మూసివేసి ఉందని ఆ విషయాన్ని అర్జీదారులకు తెలియజేసేలా తగుచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారినాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## సమిష్టి కృషితో పాఠశాల అభివృద్ధికి శ్రీకారం



**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటైన ఎస్ఎంసీ కమిటీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మమేకమై పాఠ శాల అభివృద్ధికి సమిష్టిగా బాటలు వేయాలని మండల విద్యాశాఖ అధికారి రహీ మ్ తెలిపారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మం దిరంలో గురువారం మండలంలోని అన్ని పాఠశాలల ఎస్ఎంసీ కమిటీ చైర్మ న్‌లు, ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంద న్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల ప్రకారం ఎస్ఎంసీ కమిటీ లు ప్రతి నెల సమావేశాలు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కావాల్సిన పలు విషయాలపై చర్చించుకుని వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, మరుగుదొడ్లు, మంచినీరు తదితర విషయాలపై ఎస్ఎంసీ కమిటీలు ప్రత్యేక దృష్టి సారించి అవి సక్రమంగా విద్యా ర్థులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ, రిసోర్స్ పర్సన్‌లు, తదితరులు ఉన్నారు.

## నిరుపేద చేనే విద్యార్థి మెడిసెన్ విద్యకు..

## చేనేత ఉద్యోగ సంక్షేమ సంఘం చేయూత



**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** చిన్న తనంలో తల్లిని కోల్పోయి తండ్రి నిరా దరణకు గురై అమ్మమ్మ, తాతయ్యల వద్ద ఉంటూ విద్యనభ్యసిస్తూ ప్రతిభ ఉన్నా పేదరికం వలన మెడిసెన్ విద్యను అందుకోలేకపోయింది. ఆ పాపలో దా గి ఉన్న కోరికను నెరవేర్చేలా ఏపీ చేనేత ఉద్యోగులు ప్రొఫెషనల్ సంక్షేమ సం ఘం ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో విజయవాడకు చెందిన ఆకురాతి చరిత మెడిసెన్ విద్యను అభ్యసించాలనే కోరిక ఉన్నా పేదరికం వలన దానిని అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో ఈ విషయం తెలుసుకున్న ఏపీ చేనేత ఉద్యోగ సంక్షేమ సంఘం ముందుకు వచ్చింది. ఈ మేరకు సంఘం సభ్యులు ప్రత్యేకంగా సమావేశమై చరితను నారాయణ డెంటల్ కళాశాలలో విద్యనభ్య సించేలా చర్యలు తీసుకోవడమే కాకుండా నాలుగు సంవత్సరాలకు సంబంధించి 3 లక్షలు రూపాయలను సంఘానికి సంబంధించిన సభ్యులు, ఉద్యోగస్తులు సమకూర్చుకుని ఆ పాపకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు చేనేత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శేషయ్య మాట్లాడుతూ ప్రజా జీవితంలో నిరంతర సేవా మూర్తులైన నెల్లూ రు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్ర శాంతిరెడ్డిలను ఆదర్శంగా తీసుకుని ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు చింతలపూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, కోలాటి రాజే ష్, ట్రాన్స్‌కో ఏఈ రమేష్, తదితరులు ఉన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



**ముత్తుకూరు, జనవరి 2, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం వల్లూరు పంచా యతీ వల్లూరు ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. తెలు గుదేశం పార్టీలోకి చేరిన వారిని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. టీడీపీలో చేరిన వారిలో పేరం వెం కట్రావు, ప్రకాష్, తాలేటి మురుగేష్, వి.డేవిడ్, ఏడుకొండలు, అల్లాడి మురుగే ష్, కొప్పాల బాలకృష్ణ, సుబ్రహ్మణ్యం, సురేంద్ర, జాన్, అల్లాడి మోజెష్, కిషోర్ తదితరులు ఉన్నారు పడాల నరసారెడ్డి, వేల్పుల నాగార్జున, పల్లికొండ శీనయ్య, తుమ్మల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నాయుడును సత్కరించిన అమరా



**కావలి, జనవరి 2 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడును కావలి వైసిపినేత, ప్రముఖ వస్త్ర వ్యాపారి అమరా వెంకటసుబ్బారావు దుశ్శాలువాతో సత్కరించి పూలబొకే అందచేశారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు డాక్టర్ నాయుడుకు తెలిపారు. అమరా వెంట జొన్నలగడ్డ రాజశేఖర్, నల్లూరి మోహన్‌రావు, ఫిరోజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాకు ఆత్మీయ సన్మానం



**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త** నూతన సంవత్సరం సందర్భంగా మున్సిఫల్ చైర్‌పర్సన్‌కు నగర పంచాయితీ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అది కారులు ఆత్మీయ సన్మానం చేశారు. బుచ్చి నగరపాలక పంచాయితీ పొదుపు సం ఘాల సిఐఒ నర్మద ఐబి అంకయ్యతోపాటు పొదుపు సంఘాలు ఆర్పీలు నగర పం చాయితీ కార్యాలయంలో మున్సిఫల్ చైర్‌పర్సన్‌ను ఘనంగా సన్మానించి ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయితీ సీనియర్ అసిస్టెం ట్ మంజులదంపతులు వచ్చిచైర్‌పర్సన్‌ను కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలియ జేశారు.

## ఎంపిడిఒ శ్రీహరిని సన్మానించిన సచివాలయం సిబ్బంది



**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని సర్వే యర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది ఎంపిడిఒ శ్రీహరిని సన్మా నించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపిడిఒ కూడా వారికి శుభాకాంక్షలు తెలిపారు. విధినిర్వహణ అంకితభావంతో చేయాలని వారికి పలు సూచనలు ఇచ్చారు.

## అన్నారెడ్డిపాళెంలో సిమెంట్‌రోడ్డు పనులకు శ్రీకారం



**సంగం జనవరి 2 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామానికి 8 లక్షలు సిమెంట్‌రోడ్డు మంజూరు కాగా గురువారం ఆపనులకు శ్రీకారం చుట్టారు. రామాలయం ఎదురుగా సచివాలయం పక్కన ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నా యకులు బండా హరికిషోర్‌రెడ్డి, మెట్టు విజయ్‌కృష్ణారెడ్డి నేతృత్వంలో పనులు ప్రా రంభించారు. పనులను పంచాయితీ రాజ్ ఏఇ రామయ్య పరిశీలించారు. ఈ సంద ర్భంగా నాయకులు హరికిషోర్‌రెడ్డి, విజయకృష్ణారెడ్డి మాట్లాడుతు ఎన్ఆర్‌జిఎస్ నిధులతో రోడ్డు పనులు మంజూరు చేయించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఏఇ రామయ్య మాట్లాడుతు మండం మొత్తం 1.54 కోట్లు 30 పనులకు మంజూరు కావడం జరి గిందని, ఆయన తెలిపారు. పనులన్ని త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

## వెంగారెడ్డిపాళెంలో గ్రామసభ



**సంగం జనవరి 2 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. అన్ని శాఖలతో గ్రామాభివృద్ధి గురించి సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రజలు హిందూ సశ్మానసం అభివృద్ధి, ముస్లీం సశ్మానానికి దారి చూపించాలని కోరారు. గ్రామంలో సిసి డ్రైన్ కావాలని ప్రజలు కోరారు. డ్రైన్లు విషయం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. సమస్యలన్ని అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో పం చాయితీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పం చాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలి




**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** సాంకేతిక రంగంలో వస్తున్న నూతన అంశాలు పోకడలపై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ ఐడీయూ నెట్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో జరిగిన టెక్ సాక్ష్యమ్-ఐఆర్ 4.0 ఫౌండేషన్ కోర్సు గురు వారం ముగిసింది. మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ డేటా అనలటిక్స్ తదితర అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యా ర్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి సదస్సులను తమ కళాశాలలో తరచుగా నిర్వహిస్తూనే ఉన్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లుగా అంకిత్, దీక్షిత్, మేధిని లు వ్యవహరించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోనిమండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతిని, ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ ఏ ఈ పరమేశ్వరలింగం, కార్యాలయ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ సురేష్, ఏపీవో సుబ్బారావు, టైపిస్ట్ సురేష్, పంచాయతీ కార్యదర్శు లు, తదితరులు ఉన్నారు.